స్థాపితము 1926 రిజిస్టరు నెం. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 • సంచిక 206 • హైదరాబాద్ గురువారం 9-8-1962 • 4 పేజీలు 7 నయాపైసలు

బొగ్గు రవాణాకై ఆంధ్రప్రదేశ్‌కు వేగనులు

న్యూఢిల్లీ, ఆగస్టు 8: బొగ్గు రవాణాకు వేగనుల కేటాయింపును వెంటనే 1000 నుంచి 2 40 వేగనులకు పెంచవలసినదిగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కోరినదనీ, ఆ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం పరిశీలించి వెంటనే వేగనుల కోటాను 1962 జూలై నుంచి 2080కు పెంచినదనీ కేంద్ర రైల్వే గనులు ఇంధన శాఖామంత్రి శ్రీ కె. డి. మాలవీయ యీవాళ లోకసభలో తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్‌కు రాష్ట్ర అవసరాల ప్రాధాన్యంబట్టి విడుదలచేసిన వేగనులు మొదటి అయిదునెలల్లో యీ క్రింది విధంగా ఉన్నాయనీ కూడ ఆయన తెలియజేశారు. జనవరి: 2086, ఫిబ్రవరి 1670 మార్చి-1458, ఏప్రిల్ - 1089, మే-398, జూన్ 1158.

ఆగస్టు, సెప్టెంబరు మాసాలలో వర్షపాతం

న్యూఢిల్లీ, ఆగస్టు 8: వాతావరణ శాస్త్రజ్ఞులు అందచేసిన సమాచారాన్ని బట్టి 1962, ఆగస్టు, సెప్టెంబరు మాసాలలో దేశపు వాయవ్య ప్రదేశంలో వర్షపాతం సాధారణంగా ఉండవచ్చుననీ, భారతదేశం వాయవ్య ప్రాంతంలో ఇది సాధారణ వర్షపాతం కంటే కొంచెం ఎక్కువగా ఉండవచ్చుననీ తెలుస్తున్నది.

ఈ సందర్భంలో దక్షిణ కేరళ మినహాగా మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తర మైసూరు లోతట్టు ఉత్తర ప్రాంతం, తెలంగాణా, మైసూరు కోస్తా ప్రాంతాలు కలిసి ద్వీపకల్పంగానూ, ఉత్తర ప్రదేశ్, పంజాబు, హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లీ, రాజస్థాన్‌లు కలిసి భారత దేశం వాయవ్య ప్రాంతాలుగాను పరిగణించడం జరిగింది.

పంజాబ్, ఆంధ్రప్రదేశ్, అస్సాంలకు కొత్త గవర్నర్లు

ఇటీవల రవీంద్ర భారతిలో సిద్ధేంద్ర కళా క్షేత్రంవారు రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ సమక్షంలో "క్షీరసాగర మథనం" సంగీతనృత్య నాటకాన్ని ప్రదర్శించినప్పుడు అందు పాల్గొన్న కుమారి గీతా శేషాచలాన్ని రాష్ట్రపతి అభినందిస్తున్న దృశ్యం. కూచిపూడి నృత్య రీతులలో శిక్షణ పొందిన ఈ బాల త్వరలో విదేశాలలో కూడా తన ప్రదర్శనలు ఇవ్వడానికి పూనుకుంటున్నది.

కె. సి. రెడ్డి, శ్రీనగేశ్, విష్ణుసాహేల నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు 8

శ్రీ ఎన్. వి. గాడ్గిల్ స్థానే పంజాబ్ గవర్నర్‌గా కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ కె. సి. రెడ్డిని, శ్రీ భీమ సేన్ సచార్ స్థానే ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా ప్రస్తుత అస్సాం గవర్నర్, జనరల్ ఎస్. ఎమ్. శ్రీ నగేశ్‌ను రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ నియమించారు.

నేడు రాష్ట్రపతి భవనంనుండి వెలువడిన సంకేతన శ్రీ కె. సి. రెడ్డి నియామకం 1962 సెప్టెంబర్ 15నుండి అమలులోనికి రాగలదని తెలుపుతున్నది. శ్రీ గాడ్గిల్ గవర్నర్ పదవీ బాధ్యతలనుండి వైదొలగ దలుస్తున్న విషయం పత్రికా పాఠకులు ఎరిగినదే.

ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ విష్ణుసాహే జనరల్ శ్రీ నగేశ్ స్థానే అస్సాం గవర్నర్‌గా నియమింపబడినారు. శ్రీ సాహే మరియు జనరల్ శ్రీ నగేశ్‌ల నియామకాలు సెప్టెంబర్ నెలలో తర్వాత సూచింపబడు తేదీనుండి అమలులోనికి వస్తాయని తెలుస్తున్నది.

విద్యుచ్ఛక్తి బోర్డుడాక్యుమెంట్లు పకోడి పొట్లాలకు వినియోగం

రాయపూర్, ఆగస్టు 8

మధ్యప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డుకు చెందిన 150 అగ్గి మెంటు ఫొరాలు మరికొన్ని డాక్యుమెంట్లు యీ వేళ యిక్కడి ఒక తినుబండారాల దుకాణంలో దొరికాయి. వీటిలో ప్రజలు విద్యుచ్ఛక్తి కోసం పెట్టుకున్న అర్జీలు కూడా ఉన్నాయి. విద్యుచ్ఛక్తిబోర్డు స్థానిక కార్యాలయం అధికారి ఒకరు యీ ఉదయం ఆ దుకాణానికి పోగా అక్కడ ఆయనకు యీ కాగితాల్లోనే ఫలహారం ఇచ్చారట. దానిపై ఆయనదృష్టిపడియించగా తాను రద్దీ కాగితాలు అమ్మేవాని దగ్గర వాటిని కొన్నానని దుకాణదారు చెప్పాడు.

మూడేళ్లుగా మూలపడిన వర్క్‌షాపు

విద్యుచ్ఛక్తి లేక హన్మకొండ బహుళార్థ సాధకోన్నత పాఠశాలలో దుస్థితి

వరంగల్, ఆగస్టు 8

అభివృద్ధిచెందిన విద్యాసంస్థగా పేర్కొనబడుతున్న హనుమకొండలోని ప్రభుత్వ మల్టీపర్పస్ హైస్కూలుకు విద్యుత్ సరఫరా కొరకర్యం లేనందున దానికి సంబంధించిన వర్క్‌షాపులోని రూ. 3 లక్షలు విలువచేయు యంత్ర సామగ్రి గత మూడేండ్లుగా మూలపడివున్నది.

ఈసంస్థలో లేబొరేటరీలుకూడ సరిగా అమర్చబడలేదట. ఈ పాఠశాలలోని పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రాక్టికల్ కోర్సులో తర్ఫీదుపొందుటకు 2 మైళ్ల దూరం వెళ్లవలసివస్తున్నదని ఈ సందర్భములో అధికారులు పంపిన విజ్ఞప్తులు ఫలితానికి రాలేదని తెలుస్తున్నది. సంస్థ పరిస్థితులను గురించి విద్యార్థి సంఘం ప్రాంతీయ సంఘాధ్యక్షునికి తెలిపిన సమాచారంలో ఈవిషయాలు వెల్లడయ్యాయి. ప్రాంతీయ సంఘ అధ్యక్షులు పాఠశాలలోని లేబొరేటరిని వర్క్‌షాపును స్వయంగా పరిశీలించి వాటి విషయంలో కృషిచేయగలమని చెప్పినట్లు భావించబడుతున్నది.

(ఎ. ఎస్. ఎస్.)

నగరానికి అమెరికా విద్యార్థిబృందం రాక

(మా. వి)

హైదరాబాద్, ఆగస్టు 8

అమెరికాలోని విశ్వవిద్యాలయాల విద్యార్థిసంఘాలు, ప్రయివేటు సంస్థలు ఏర్పాటుచేస్తున్న ప్రాజెక్టు ఇండియా పథకంక్రింద భారత దేశ పర్యటనకు గాను అమెరికన్ విద్యార్థుల బృందం మొకటి బొంబాయి చేరుకొని రెండు జట్లుగా వీలి దేశంలో పర్యటిస్తున్నది. ఈప్రాజెక్టు ఇండియా పథకం క్రింద భారతపర్యటనకు వచ్చిన యీ జట్టు పదకొండవది. 11 సంవత్సరాలుగా యీపథకం అమలు జరుగుతున్నది.

ఈ పారి వచ్చిన జట్టులో కాలిఫోర్నియా యూనివర్సిటీ విద్యార్థులు 14మంది భారత పర్యటనకు వచ్చారు. వారిలో 7గురు నిన్న హైదరాబాదు చేరుకున్నారు. మరో 7 గురు రెండో జట్టుగా బరోడా వెళ్ళారు.

ఈవిద్యార్థులు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులతోను వివిధ కళాశాలల విద్యార్థులతోను చర్చలు గోష్ఠులూ జరుపుతూ వగరంలో వారందివా లుంటారని తెలుస్తున్నది.

"తన సమాజంపట్ల యూనివర్సిటీ విద్యార్థి బాధ్యతలు" అను అంశంపై శనివారంనాడు అమెరికా విద్యార్థులు స్థానిక కళాశాలల విద్యార్థి సంఘాల ప్రతినిధుల సమావేశంలో గోష్ఠి చర్చలు జరుపనున్నారట. వీరు స్థానిక అమెరికా సమాచార గ్రంథాలయం వారేర్పాటుచేసిన సంగీతగోష్ఠి కార్యక్రమంలో కూడా శుక్రవారంనాడు పాల్గొంటారు.

ఇండియాలో రాకెట్ ప్రయోగ కేంద్రం స్థాపన

ఐక్యరాజ్య సమితికి అభ్యర్థన

న్యూయార్క్, ఆగస్టు 8

భూమిలోని అయస్కాంత శక్తిగల ప్రదేశాలను గురించి భూమిపైగల వాతావరణపు పొరలను గురించి శాస్త్రీయమైన విశేషాల పరిశీలనకుగాను భారత భూభాగములో ఒక రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా భారత దేశము ఐక్యరాజ్య సమితిని కోరింది.

1964లో సూర్యగోళము చాలా ప్రశాంతముగా ఉండగలదని ఖగోళ వేత్తలు తెలిపి ఉన్నారు కాబట్టి అప్పటికి అన్ని సమితి సభ్యదేశాలలోనూ రాకెట్ ప్రయోగపరిశోధనలు కల్పించడానికి ఐక్యరాజ్య సమితి తలపోస్తున్నట్లుకూడా అధికారి రీత్యా తెలుస్తున్నది.

భూమధ్యరేఖ ప్రాంతంలో వాతావరణ పరిశోధనలు జరపాలని ఇండియా తలపోస్తున్నది. ఈ విషయమై తిరిగి ఇండియా ఒక లేఖను సమితి ఉన్నత కార్యదర్శి ఉథాంటుకు వ్రాసింది. ఇప్పుడు ఈ విషయమై భారత ప్రతినిధి వర్గముతో సమితి కార్యాలయమువారు చర్చలు జరుపుతున్నారు.

కటాంగాపై కేంద్ర కాంగో ఆంక్షలు

తంతి తపాలా, వ్యాపార, విమానయాన రంగాల్లో అమలు!

లియొపాల్డువిల్, ఆగస్టు 8

కటాంగాతో ప్రపంచ దేశాలేమీ నేరుగా తంతి తపాలా సంబంధాలు ఉంచుకోరాదని నిషేధిస్తూ కాంగో కేంద్ర ప్రభుత్వం నిన్న ఉత్తర్వు చేసింది.

కటాంగాలో యితర దేశాలుగాని ఇతర దేశాలలో కటాంగాగాని తమ వ్యాపార సంస్థల శాఖలు ఏర్పాటు చేయరాదనికూడా కాంగో ప్రభుత్వం ఆదేశించింది. వ్యాపార సంస్థలు కేవలం కటాంగా లోపలగాని కేవలం కటాంగా కాక ఇతర కాంగో ప్రాంతంతోగాని వ్యాపారం సర్వ హించుకోవాల్సి ఉంటుందని కూడా ప్రభుత్వం నిర్దేశించింది. ఈ ఉత్తర్వుల్ని ఉల్లంఘించే వారిమీద ఎట్టి చర్యలు తీసుకోవలసిందీ ఇంకా అలోచింపబడుతున్నదట.

తంతి తపాలా వ్యవహారాల నిషేధంవల్ల కటాంగా రేడియో విదేశాలకు ఉద్దేశించి పట్టి కార్యక్రమాలూ ప్రసారచేసే వీలుండదు.

కటాంగా అధ్యక్షుడు [illegible] పోంబే తెనీవాను డి [illegible] నేడు బాంబేలి ఉండగా తెల్జియం ప్రభుత్వం విసా ఇవ్వడానికి నిరాకరించింది. ప్రస్తుత పరిస్థితుల్లో బెల్జియం బ్రస్సెల్సు లోకవల్ల [illegible] ఇబ్బందికర చాకాదనుకుని పర్యటనలు దన్న ఉద్దేశంతో యీ విసా నిరాకరణ జరిగిందట.

కటాంగాకు విమానాలు పోవడం రావడం మొదలగు చర్యలు తమ అధీనపరిధిలో ఉల్లంఘించినట్లు కాగలదని కాంగో కేంద్ర ప్రభుత్వం ప్రకటించినందున ఐక్యరాజ్యసమితి కటాంగా కటాంగాకు విమానాలు [illegible] చేయడానికి అనుమతి ఇవ్వడం [illegible] వెనువెంటనే ప్రకటించింది.

నగరాన్తి శ్రీ నంబూద్రిపాడ్ రాక

హైదరాబాదు, ఆగస్టు 8

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ మండలి, జాతీయ కార్యవర్గాల సమావేశాలను, కేంద్ర సెక్రటేరియట్ సమావేశాలను పాల్గొనే నిమిత్తము కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. ఎస్. ఎస్. నంబూద్రిపాద్ ఈ ఉదయం ఢిల్లీ నుండి హైదరాబాద్ వచ్చారు.

స్టేషనులో శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, రాజబహదూర్ గౌడ్‌లు స్వాగతం ఇచ్చారు.

శ్రీ నంబూద్రిపాద్‌తో పాటు శ్రీ మహాకృష్ణసింగ్ సూర్జిత్, తోగేంద్రి అజ్మ (కేంద్ర సెక్రటేరియట్ సభ్యులు) కూడా వచ్చారు.

[illegible] గే. శ్రీ భూపేశ్ గుప్తలు ఆగస్టు 1 న వస్తారు. శ్రీ జ్యోతిబాసు ఈ వారంలో [illegible] అవుతున్నది.

భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సెక్రటేరియట్ సమావేశం నేడక్కడ జరుగుతుంది. ఆగస్టు 11 న జాతీయ మండలి వర్గం సమావేశమౌతుంది. భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ మండలి ఆగస్టు 14 నుండి 20 వరకు సమావేశమౌతుంది.

గుడంబా నగర్‌లో సారాబట్టీలపైదాడి

5 అరెస్టులు

హైదరాబాదు, ఆగస్టు 8

దొంగ సారాయి తయారయ్యే ప్రాంతంగా పేరుపొందిన ధూల్‌పేట (గుడంబానగర్) ప్రాంతములోనివివిధ ప్రదేశాలందు మొన్న జరిగిన దాడిలో అక్కడ పెక్కు దొంగ సారా బట్టీలు వున్నట్లు గుర్తించబడినవి. ఇన్‌స్పెక్టర్ శ్రీ గజానన్ ప్రసాద్ ప్రత్యేకతనలో యీ దాడి జరిగింది. దాడిలో 125 లీటర్ల గుడంబా, 18 వేల లీటర్ల బెల్లపు ఊట, దొంగ సారాయి ఉత్పత్తి పరికరాలు అధికారుల వశమయ్యాయి. ఈ సందర్భంలో 5 అరెస్టులు జరిగాయి.

ప్రయివేట్ సంస్థలద్వారా నీటి సప్లయి పథకాల అమలు

పిల్లి అంటే మార్జాలం అన్నట్లున్న గుల్జాతి నివేదిక

హైదరాబాదు, ఆగస్టు 8

కృష్ణా గోదావరి నదీ జలాల సమస్యపై గుల్జాతి కమిషన్ సమర్పిస్తున్న నివేదిక 6 వేల పేజీల బృహద్గ్రంథం అవుతున్నదట.

మామూలుగా అ గ్రంథాన్ని తిలకిస్తే ఏమీ అర్థంకాదనీ దాని విశేషాలన్నింటినీ పరిశీలించి అందులోని అంశాలన్నీ సమీకరించి ఏకైక నిపుణుల సంఘం మరో లఘు నివేదిక తయారుచేస్తేగాని లాభం ఉండదనీ ఇంజనీర్లు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో అనుసరించడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు శ్రీ ఆలపాటి ప్రకటన

రాజమండ్రి, ఆగస్టు 9

రాష్ట్రంలో అనేక నగరాలకు గ్రామాలకు మంచినీటి సప్లయి పథకాలు అమలు పరచవలసి ఉన్న ఆవశ్యకత దృష్ట్యా యీ నీటి సప్లయి పథకాల నిర్వహణ బాధ్యతను ప్రయివేటు సంస్థలకు అప్పగించే పథకం కూడా ఒకటి ప్రభుత్వ ఆలోచనలో ఉన్నట్లు మున్సిపాల్టీల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ఇక్కడ ప్రకటించారు.

గత ఆదివారం నాడు రాజమండ్రి మున్సిపాల్టీవారు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యకు పౌరసన్మానం జరిపారు. స్వాగత వచనానికి జవాబిస్తూ ఆయన విదేశాల్లో నీట సప్లయి పథకాలు ప్రయివేటు సంస్థల నిర్వహణకు వదల బడడం ఉన్నదనీ మన అవసరాల దృష్ట్యా ఆ విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు జరిపే విషయం ఆలోచించడం అభిలషణీయమనీ తెలిపారు.

రాజమండ్రి నీటి సప్లయి అభివృద్ధి స్కీంకు శ్రీ వెంకట్రామయ్య శంకుస్థాపన కావించారు కూడా. ఈ స్కీమునకు 12 లక్షల ఖర్చు అంచనా వేశారు. ఈ పథకం కోసమే 10 లక్షల ధనం జీవితబీమా కార్పొరేషన్ నుండి ఋణం కోరబడింది.

దేశంలో 21.5 శాతం జనాభా పెరుగుదల

లోకసభకు అందచేయబడిన వివరాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 8

గడచిన పది సంవత్సరాలలో భారతదేశపు జనాభా 21.5 శాతం పెరిగింది. పూర్వపు ఫ్రెంచి మరియు పోర్చుగీస్ స్థావరాలను కలుపుకొని మనదేశపు జనాభా నికరంగా 489 మిలియన్ లుంటుంది.

నేడు లోక్‌సభకు సమర్పింపబడిన ప్రకటనను అనుసరించి ఆంధ్ర ప్రదేశ్ బిహార్, జమ్మూకాశ్మీర్, మద్రాస్, ఒరిస్సా; ఉత్తరప్రదేశ్‌లలో సగటు పెరుగుదలఅగు21.5 శాతంకన్నా జనాభా పెరుగుదలరేటు హెచ్చుగా ఉన్నది. అస్సాం గుజరాత్ కేరళ మధ్యప్రదేశ్ మహారాష్ట్ర, మైసూర్ పంజాబ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్‌లలో జనాభా పెరుగుదల సరాసరిగా వున్నది. భౌగోళికంగా చూచిన నాయవ్యం మరియు ఈశాన్యరాష్ట్రాలలో జనాభా బాగా పెరిగింది. 1951 లో వెయ్యిమంది పురుషులకు 946 మంది స్త్రీలుంటే 1961 లో వెయ్యిమంది పురుషులకు 941 స్త్రీలున్నారు. ప్రజలలో అక్షరాస్యతకూడా 24 శాతం పెరిగింది.

ఈ బృందంలోని జిందాల్ గ్రామ అను విద్యార్థి స్థానిక పత్రికా కార్యాలయాల్ని సందర్శిస్తూ తమ పర్యటనా సుఖాలు వివరించాడు. ఈ బృందానికి స్టీల్ స్మిత్ నలహాదారుగా వచ్చాడు.

ఎ. ఐ. ఆర్. హిందీకై ఎం. పి. ల కమిటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 8

ఎ. ఐ. ఆర్. హిందీ వార్తా ప్రసారికల భాషను సులభతరం చేయడములో సలహా ఇవ్వడానికి కేంద్రసమాచార బ్రాడ్‌కాస్ట్ మంత్రి ఈ దిగువ సభ్యులుగల కమిటీని వేశారు:- రాజ్యసభనుండి:- మామా వారేర్కర్ డా॥ గోపాల్ సింగ్, గంగాశరణ్ సిన్హా, రామ్‌ధారి సిన్హా దినకర్, ఎం. నత్వా నారాయణ, లోకసభనుండి:- సేఠ్ గోవిందదాస్. మహావీర్ త్యాగి. ప్రొఫెసర్ హెచ్. ఎన్. ముఖర్జీ, ప్రభాకర్ వీర్‌శాస్త్రి, నాథ్ ప్రభాకర్, లలిత్‌సేన్.

కోయినా ప్రాజెక్టుకు 17.5 మిలియన్ డాలర్ల ఋణం

న్యూఢిల్లీ, ఆగస్టు 8

ప్రపంచ బ్యాంకు అనుబంధసంస్థ అగు అంతర్జాతీయ అభివృద్ధిసంఘం భారతదేశానికి మరో 17.5 మిలియన్ డాలర్ల ఋణాన్ని ప్రకటించింది. ఈ ఋణం కోయినా జలవిద్యుచ్ఛక్తి పథకము రెండవదశకై వినియోగించుకోబడుతుంది.

రష్యా అణుబాంబు పరీక్షలు

వాషింగ్టన్, ఆగస్టు 8

మరో అణ్వాయుధాన్ని నేడు రష్యా వాతావరణంలో ప్రేల్చి చూచిందని అణుశక్తి కమిషన్ నేడు ప్రకటించింది. నిన్న ఈ ప్రయోగం జరిగిందట.

ఆదిలాబాద్ మున్సిపల్ వర్కర్ల సమ్మె నోటీసు

ఆదిలాబాద్, ఆగస్టు 8

ఆదిలాబాద్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రామకృష్ణశాస్త్రి ఆదిలాబాద్ పట్టణ మున్సిపాలిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు ఈ నెల 8 వ తేదీన సమ్మె నోటీసు అందచేశారు.

ఆదిలాబాద్ పట్టణ మున్సిపాలిటీ పనివారలకు ఆంధ్రప్రదేశ్ సవరింపబడిన వేతనపుస్కేళ్ళ అమలు పరచాలని ప్రాతిపదిక వేతనంలో కరువు భత్యాన్ని కలుపాలనిమూడు రూపాయల కంపెన్సేటరీ అలవెన్సు ఇవ్వాలని మున్సిపల్ కార్మికుల ఉద్యోగాలు నిర్ధారించేదులు గ్రేడెడ్‌గా మార్చాలని స్త్రీ పురుష కార్మికులకు వేతనాలలో వ్యత్యాసం ఉండరాదని సంవత్సరానికి పన్నెండు రోజుల మున్సిపల్ సెలవులు ఉండాలని సమ్మె నోటీసులో కోరబడినది.

తక్కువ ఆదాయ వర్గాల గృహనిర్మాణ పథకం

ఆంధ్ర ప్రదేశ్‌లో 2725 గృహాల నిర్మాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 8

తక్కువ ఆదాయ వర్గాల వారికోసం ఉద్దేశించిన గృహనిర్మాణపథకం క్రింద కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు ఇంతవరకు రూ. 25.75 కోట్లుమంజూరుచేసిందని ఈవేళ రాజ్యసభలో కేంద్ర పట్టణ, గృహనిర్మాణము, సరఫరా రాజ్యమంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా శ్రీ ఎమ్. ఎమ్. సిద్దూ అడిగిన ఒక ప్రశ్నకు లిఖితంగా సమాధానం ఇస్తూ తెలియచేశారు. మంజూరైన ఈ మొత్తంలో రూ.22.65కోట్లు రాష్ట్రాలకు పంచిఇవ్వడం జరిగింది.

ఈ పథకం క్రింద వివిధరాష్ట్రప్రభుత్వాలు కేంద్రపాలితప్రాంతాలు 43,841 గృహాలు మంజూరుచేశాయనీ, వాటిలో 39.850 గృహాలనిర్మాణంపూర్తిఅయిందనీ శ్రీ ఖన్నా తెలిపారు. ఆయన తన ఈక్రింది సమాధానంలో ఈక్రింది రాష్ట్రాలవారీ వివరాలు కూడా తెలియచేశారు.

ఈ పథకంక్రింద అత్యధిక గృహాల నిర్మాణంజరిగింది. పంజాబులో- ఇక్కడ 6886 గృహాల నిర్మాణం పూర్తి అయింది. అదేవిధంగా కేరళలో8767 గృహాలు, ఉత్తర ప్రదేశ్‌లో 8657 గృహాలు, రాజస్థాన్‌లో 8589గృహాలు, మైసూరులో 8070 గృహాలు, ఆంధ్రప్రదేశ్‌లో 2725 గృహాలు, ఢిల్లీలో 1994 గృహాలు నిర్మించడం జరిగింది.

బ్రిటిష్‌తార మార్లోవ్ మృతి

మార్లిన్‌మన్రో మరణవార్త విన్న ఫలితం

లండన్, ఆగస్టు 8

బ్రిటిష్‌తార మిస్ పాట్రీషియా మార్లోవ్ నిన్న చనిపోయి పడి ఉండగా కనుగొనబడింది. ఆమెవయస్సు 28 సంవత్సరాలు.

హాలీవుడ్ అందాలరాణి మార్లిన్ మన్రో మృతి వార్త విని మార్లోవ్ కూడా బాధ భరించలేక చనిపోయినట్లు భావించబడుతున్నది.

పాట్రీషియా మార్లోవ్‌కు స్టీఫెన్ అను కుమారుడుకూడా ఉన్నాడు. ఆమె చనిపోయి పడి ఉంది, కుమారుడు పలుకరించేవారు లేక ఏడుస్తుండగా మార్లోవ్ ఇంటికి రంగులు వేయడానికి వచ్చిన మనిషి కనుగొన్నాడు.

మిస్ మార్లోవ్ ఇదివరకు టెలిఫోనిస్టుగాను వెయిట్రెస్‌గాను పనిచేసింది. తర్వాత కీర్తికేమ్రైన మైక్ టాడ్ సంస్థలో సినీతారగా పనిచేసింది. మైక్ టాడ్ ఫిలింతార ఎలిజబెత్ టేలర్ ను వివాహమాడినవ్యక్తి. మిస్ మార్లోవ్ కీ॥ శే॥ అలీఖాన్‌కు కూడా మిత్రురాలు.

విజయవాడ మున్సిపల్ ఎన్నికలపై రిట్

విచారణ-తీర్పుల నిమిత్తం 11వ తేదీకి వాయిదా

హైదరాబాదు, ఆగస్టు 8

విజయవాడ మున్సిపల్ కౌన్సిల్‌కు ఈనెల 27న జరుగవలసి ఉన్న ఎన్నికల్ని నిలిపివేయించాల్సిందిగా పెట్టుకొనబడిన రిట్ దరఖాస్తు విచారణ- తీర్పులను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి ఆగస్టు 13వ తేదీకి వాయిదావేసింది.

ఎన్నికలకు ఇంకా చాలా వ్యవధి ఉన్నందున ఉభయపక్షాల వాదనలనూ వినకుండానే స్టే ఇవ్వడానికి వీలు లేదని డివిజన్ బెంచి అభిప్రాయం వెల్లడించింది.

విజయవాడ మున్సిపాల్టీ మాజీ కౌన్సిలర్ శ్రీ కళావెంకట సుబ్రహ్మణ్యం ఈ రిట్ వేశారు.

1959 సెప్టెంబర్ 7న విజయవాడ మున్సిపాలిటీని నస్పెండు చేశారేగాని రద్దుచేయలేదు కాబట్టి అప్పటి కౌన్సిలర్లు 1963 జనవరివరకూ కొనసాగాలని రిట్ దరఖాస్తుదారు వాదించారు.

రాష్ట్రప్రభుత్వం తరపున శ్రీ వి. రామచంద్రారెడ్డి, పిటిషనర్ తరపున శ్రీ కె. వి. కృష్ణమూర్తి హాజరవుతున్నారు.

బెయిలుపై డి. ఎం. కె. నాయకుల విడుదల

మద్రాసు, ఆగస్టు 8

మద్రాసు మేయర్ శ్రీ కుచేల్కర్ మద్రాస్ కాననపరిషత్తు నాయకుడు వి. ఆర్. నెదుంచెజియన్ గురో అరుగురిని బెయిలుపై విడుదల చేయుటకు మద్రాసు హైకోర్టు ఉత్తర్వు చేసింది.

పోస్టు గ్రాడ్యుయేటు ఇంజనీరింగ్ విద్యా పరిశోధన

ఠాకర్ సంఘం సిఫార్సుల అమలు

న్యూఢిల్లీ, ఆగస్టు 8

పోస్టు గ్రాడ్యుయేటు ఇంజనీరింగ్ విద్య. పరిశోధన విషయమై ఠాకర్ సంఘం చేసిన సిఫార్సులలో ప్రధానమైన వాటిని భారత ప్రభుత్వం ఆమోదించిందనీ, ఈ సిఫార్సులను అమలు పరచడానికి ప్రొఫెసర్ ఎస్. ఎస్. ఠాకర్ అధ్యక్షతలుగా 24 మంది సభ్యులతో కూడిన ఒక బోర్డు నెలకొల్పబడిందనీ, కేంద్ర వైజ్ఞానిక పరిశోధనా, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ రాజ్యసభలో శ్రీ నవాబ్ సింగ్ చౌహాన్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానము ఇస్తూ తెలియజేశారు.

శ్రీ నవాబ్ సింగ్ చౌహాన్ అడిగిన మరో ప్రశ్నకు జవాబిస్తూ కేంద్ర మంత్రి శ్రీ కబీర్ సైన్సుపై సామాన్య వ్యక్తికు తేలికగా అర్థమయ్యే పద్ధతిలో పుస్తకాలు రాయవలసిందిగా 11 మంది శాస్త్రజ్ఞులను కోరడమైందనీ, వారిలో 9 మంది ఇంగ్లీషులో పుస్తకాలు వ్రాసి వాటి ప్రాత ప్రతులను అందచేయడానికి అంగీకరించారనీ, ఈ పుస్తకాలు దరిమిలాను భారతీయ భాషలలో ప్రచురించబడతాయనీ, తెలియచేశారు.

ఖిలాయ్ అద్భుత కృషి

ఖిలాయ్, ఆగస్టు 8

జూలై నెలలో ఖిలాయ్ ఉక్కు కర్మాగారంలో ఏడు మానిక ఉత్పత్తి ప్రమాణాలూ తొమ్మిది రోజు వారి ఉత్పత్తి ప్రమాణాలు సాధించబడ్డాయి.

ఈ కర్మాగారము జూలై నెలలో 88,550 టన్నుల ఉక్కు దిమ్మలను ఉత్పత్తిచేసి నిర్దిష్టమానిక ఉత్పత్తి కెపాసిటీని మళ్ళీ అధిగమించింది. ఈ కర్మాగారం నెలకు 82,500 టన్నుల ఉక్కు దిమ్మలను తయారుచేయగలశక్తి కలిగి వుంది. ఈ ఏడాది జనవరిలో మొదటి సారిగా యీ కెపాసిటీకిమించి ఉత్పత్తి జరిగింది. జూలైలో జరిగినంత ఉక్కు ఉత్పత్తి యింతవరకు యే నెలలోనూ జరగలేదు.

జూలైలోదుక్కు ఇనుము 100,861 టన్నులు ఉత్పత్తి అయింది. ఒక నెలలో యిదివరకు యింత ఉత్పత్తి ఎన్నడూ జరగలేదు.

రోలింగుమిల్లులు 87,447 టన్నుల దిమ్మలను తయారు చేశాయి. యీ నెలలో 29,568 టన్నుల రైలు బద్దీలు తయారు చేయబడ్డాయి. యింతటి ఉత్పత్తి ఒకనెలలో యిదివరకెన్నడూ జరగలేదు.

రైల్, స్ట్రక్చరల్ మిల్లులు యీ నెలలో 6,660 టన్నుల వస్తువులను తయారు చేశాయి.

జూలై 76,207 టన్నుల బ్లూమ్స్, 89,293 టన్నుల బిల్లెట్సు ఉత్పత్తి అయ్యాయి. ఈ నెలలో మొత్తము 101,845 టన్నులతో కొత్త ఉత్పత్తి అయింది. యిది ఒక నెలలో సాధించబడిన అత్యధిక ఉత్పత్తి ప్రమాణం.

జూలై 1న ఖిలాయ్ కర్మాగారపు క్లాపర్నెస్ ప్లాంటు 3,706 టన్నుల దుక్కు ఇనుము ఉత్పత్తి చేసింది.

జూలై 16. రైల్, స్ట్రక్చరల్ మిల్లులు ఒక్కొక్కటి 105 పౌండ్లు బరువుగల రైలు బద్దీలు 2,157 టన్నులు ఉత్పత్తి చేశాయి.

హైదరాబాద్ పిలుపు

కవిరాజ్ పండిత్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతిని

సూచించండి:

గుండెజబ్బు, నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు, నెత్తురు వెడిపోవుట, మతిభ్రమ, హిస్టీరియా, మధుమేహము, లుకోడర్మా, లోదకాళ్ళు, భగందరవ్యాధి, ఉబ్బసము, మూలవ్యాధి, సినస్ మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు-

హైద్రాబాదు నందు ప్రతి నెల 11 తేది.

తేదీ 10 నుండి సాయం 6-00 వరకు.

తాజ్ మహల్ హోటల్, కింగ్ కోఠీరోడ్. (ఫోన్: 8840)

పై సమయముల గమనించి వారి సలహాపొందండి.

నిర్ణీతశాలం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

NAVARATNA KALPA Pharmacy, Jullundur City (India)

శుభకృత్ సం॥ శ్రావణ శు॥ అష్టమి ఉ 10-7 విశాఖ రా 6-54 రా వ 11-7 మొ: 12-18 వరకు (శాలివాహన శకము: 18-5-1884) 9-8-1962 గురువారము

"చక్కనగ జాగి మ్రొక్కుటయుం జయ్యన నెత్తి మనం బెలర్పఁగా నక్కునఁ జేర్చి యిట్లనియె నద్ది విజాను చరుండు శంకరాచార్యుఁడక్కి ధనంబుఁ గామమును ధర్మముతోఁ గలయంగ నెన్నునే యక్కటయిట్లు వేద మనియప్పురు పార్థము నోలి మేలగున్."

—భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

9 జూలై 1962

గురు వారము

యూరప్ సమిష్టి విపణి

—[o]—

యూరప్ సమిష్టి విపణిలోనికి బ్రిటన్ ప్రవేశము వలన భారతదేశ వాణిజ్య, వ్యాపారానికి పెద్దదెబ్బ తగులగలదని మనము మొదటనుండియు భయపడుచున్నాము. ఇట్టి ప్రతిపాదన తలయెత్తిన మరుక్షణముననే భారతదేశము తన భయసందేహాలను బ్రిటన్‌కు తెలియపరచినది. స్వతంత్ర దేశపు ఆర్థిక ప్రయోజనాలకు విఘాతము కలుగుటయే కాక బ్రిటన్, యూరప్ సమిష్టి విపణిలో చేరుట వలన కామన్వెల్తుగూడబలహీనపడిపోగలదు. ప్రస్తుతము యే ఆర్థిక అంశాలయితే కామన్వెల్తు దేశాల సంబంధాలను దృఢతరము గావించుచున్నవో అవి బ్రిటన్ యూరప్ సమిష్టి విపణిలో ప్రవేశించుట వలన అస్తవ్యస్తమై పోగలవు. ఈ విషయాలన్నింటిని భారత ప్రభుత్వము బ్రిటన్ దృష్టికి తీసుకవచ్చినది. కాని బ్రిటన్ దృక్పథములో యెట్టిమార్పును వచ్చినట్లు కనుపించుటలేదు. బ్రిటన్ మంత్రివర్గ సభ్యుడు మిస్టర్ డంకన్ సాండిస్ ఢిల్లీకి వచ్చి మన ప్రధాని తదితరులతో యూరప్ సమిష్టి విపణిలో తమ దేశము ప్రవేశమును గురించి, అందువలన మన ప్రయోజనాలకు కలిగే విఘాతమును గురించి దీర్ఘమైన చర్చలు జరిపియున్నారు. కొద్ది రోజుల క్రిందట భారత ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి యూరప్ పర్యటనకు వెళ్ళినప్పుడు సైతము యూరప్ సమిష్టి విపణిలో బ్రిటన్ ప్రవేశమును గూర్చి మనదేశపు అభిప్రాయాలను సమిష్టి విపణిలోని ఆరు సభ్యదేశాలకు, బ్రిటన్‌కు వివరించుట జరిగినది. ఇంత జరిగినప్పటికిని బ్రిటన్ తన ఉద్దేశ్యమును మార్చుకొనక పోవుట విచారకరము. ఏది యేమయినప్పటికిని సమిష్టివిపణిలో యెంత తొందరగా విలయితే అంత తొందరగా ప్రవేశించుటకే బ్రిటన్ నిర్ణయించినదని యిటీవలి పరిణామాలుస్పష్టపరచుచున్నవి. కామన్వెల్తులోని వెనుకబడిన దేశాల ప్రయోజనాలకంటె యెక్కువ ప్రాధాన్యతను బ్రిటన్ తన స్వప్రయోజనాలకే యిచ్చుచున్నది.

బ్రిటన్ ప్రవేశమును గూర్చి, కామన్వెల్తు దేశాలకు సంబంధించిన విషయాలను గురించి బ్రస్సెల్స్‌లో జరుగుచున్న సమిష్టి విపణి దేశాల సమావేశములో ఒక ఒప్పందము కుదిరినట్లు తెలియుచున్నది, అయితే యీ సమావేశములో బ్రిటన్ ప్రవేశమును గురించిన సంప్రదింపులు యింకా పూర్తికాలేదు; యివి యింకను కొనసాగగలవు. అందుచేత వచ్చేనెలలో జరుగనున్న కామన్వెల్తు దేశాల ప్రధానుల సమావేశము ముందు సమిష్టి విపణి ఒడంబడిక స్థూల స్వరూపాన్ని ఉంచుట సాధ్యపడకపోవచ్చునని భావించబడుచున్నది. బ్రస్సెల్స్‌లో జరిగిన సంప్రదింపుల ఫలితాలు మన దేశానికి ప్రోత్సాహకరంగాలేవు. బడుగుదేశాల అభివృద్ధి తమ ఆశయమని సమిష్టి విపణి దేశాలు చేసిన ప్రకటన నేతిబీరకాయవలె నున్నది. కుక్కపియాలుతప్పితే ఆచరణలో బ్రిటన్ సమిష్టి విపణిలో ప్రవేశించుటకు చేసుకొంటున్న ఒడంబడిక మనకు లాభప్రదంగా లేదు.

మన ప్రణాళికల కార్యక్రమాలు కుంటుపడకుండా కొనసాగుటకు విదేశీ ప్రత్యమారకం యెంతో అవసరము. ఇతర దేశాలకు మనఎగుమతులను యెక్కువ చేయుటద్వారా విదేశీ ద్రవ్యమారకాన్ని యితోధికముగా సంపాదించుటకు మనము ప్రయత్నించుచున్నాము. కాని బ్రిటన్ సమిష్టి విపణిలో సభ్యత్వము సంపాదించుకొనుటకు చేసుకొంటున్న ఒప్పందము వలన మన దేశము ఇంగ్లండు దేశానికి చేస్తున్న ఎగుమతులు తగ్గిపోయే సూచనలున్నవి. ఒక్క 1961 వ సంవత్సరములోనే యెట్టి సుంకాలు లేకుండా 17 కోట్ల రూపాయల విలువ కలిగిన వస్త్రాలను మనదేశము బ్రిటన్‌కు ఎగుమతి చేసినది. ఇంత పెద్ద మొత్తము ఎగుమతులు యికముందు కొనసాగకుండా బ్రిటన్ సమిష్టి విపణి ప్రవేశము అడ్డంకులుకలిగించుచున్నది. తేయాకు, జీడిపప్పు తదితరదినుసులుకొన్నింటిని ఎగుమతి చేయుటకు సౌకర్యాలు కలిగించుటవలన మనకు పెద్దగా ఒరిగేది యేమీ లేదు. వస్త్రములవంటి ముఖ్యమైన ఎగుమతుల విషయములో మన ప్రయోజనాలకు భంగము కలుగగూడదు. ఈ దశలో ఎగుమతులను హెచ్చించి విదేశీద్రవ్యమారకమును సంపాదించుకొనవలసిన అవసరము, మనకు యెంతోవున్నది. ఈవిషయాన్ని బ్రిటన్ మరియు యితర సమిష్టి విపణిదేశాలు గుర్తించుట మంచిది.

రాష్ట్రపతి ఢిల్లీ ప్రయాణం

మద్రాసు, ఆగస్టు 8

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ మద్రాసునుండి ఈ ఉదయము 7గంటలకు ప్రత్యేక ఐ.ఎ.ఎఫ్. విమానంలో ఢిల్లీకి వెళ్ళారు.

గవర్నర్ శ్రీ విష్ణురాం మేధీ, రాష్ట్ర మంత్రులు శ్రీ ఆర్. వెంకటాటామన్, ఎం.ఎస్. అబ్దుల్ మజీద్, చీఫ్ జస్టిస్ శ్రీ ఎస్. రామచంద్ర అయ్యర్, రాష్ట్ర శాసనమండలి అధ్యక్షుడు డా॥ పి.వి. రెడ్డియన్, అసెంబ్లీ స్పీకర్ శ్రీ వెల్లపాండియన్ లు వీడ్కోలు యిచ్చారు.

ఢిల్లీకి చేరిక

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నేడు మద్రాసు నుండి ఢిల్లీ చేరుకున్నారు. దక్షిణాదిరాష్ట్రాలలో ఆయన ఒకవారంరోజులు గడిపారు. ఈ మధ్యములో ఆయన ఆంధ్ర ప్రదేశ్, మైసూరు, మద్రాసు రాష్ట్రాలలో పర్యటించారు.

సార్లమెంటు ప్రశ్నోత్తరాలు:

ఎగువ సీలేరు ప్రాజెక్టు: ఢిల్లీలో ఈ నెలలో ముఖ్యమంత్రుల చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 8

ఎగువ సీలేరు ప్రాజెక్టు విషయమై కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రభుత్వానికి కొత్త ప్రతిపాదనలు పంపించనీ, కొత్త ప్రతిపాదనలకు ఒరిస్సా ప్రభుత్వం సమ్మతి పుచ్చుకోడం జరగలేదనీ, ఈ నెల రెండవ వారంలో ఈ ప్రతిపాదనలను చర్చించడానికి ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్లానింగు కమిషనులో సమావేశమవుతారనీ పంపబడిన వ్యవహారాలను పరిశీలిస్తున్న సభ్యునితో సమావేశం అవుతారనీ, ఇరిగేషను విద్యుత్ మంత్రిత్వ శాఖలో స్టేట్ మంత్రి శ్రీ ఓ. వి. అళగేశన్ లోకసభలో శ్రీ సురేంద్రనాథ్, మరి ముగ్గురు సభ్యులు అడిగిన ప్రశ్నకు లిఖితంగా జవాబిస్తూ తెలియజేశారు. ఈ చర్చల ఫలితంగా ఈ సమావేశంలో సమస్య పరిష్కారం అవుతుందని ఆశిస్తున్నామని శ్రీ అళగేశన్ అన్నారు.

12 మంది చైనీయులకు దేశ బహిష్కార నోటీసులు

ఢిల్లీలో నివసిస్తున్న చైనీయులలో ఇంతవరకు 13 మందిని భారతదేశం విడిచిపోవలసిందిగా ఉత్తరవు చేయడం జరిగిందనీ. వీరిలో 8 మంది ఇప్పటికే దేశం విడిచి వెళ్ళారనీ, దేశీయ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో మంత్రి శ్రీ బి. ఎన్. చాందా లోకసభలో శ్రీ ఎ. బి. వాజ్‌పాయి అడిగిన ప్రశ్నకు లిఖితంగా సమాధానం యిస్తూ తెలియజేశారు.

భారతీయ భాషలకు ప్రాతిపదిక పరిభాష

రాష్ట్రాలలోని ఆయా సంస్థలు భారతీయ భాషలతో ప్రాతిపదిక పరిభాషను రూపొందిస్తున్నాయి. శాస్త్రీయ సాంకేతిక పరిభాషను రూపొందించే విషయంలో పాల్గొంటున్న కృషి సమన్వయపరిచి ఆయా పరిశోధనలను ఆమోదిస్తుంది.

ఈ సంగతి రాజ్యసభలో శ్రీ నవాబ్ సింగ్ చౌహాన్ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీ మాలి తెలియజేశారు. కేంద్ర మంత్రి శ్రీ బి. ఎన్. భార్గవ అడిగిన మరో ప్రశ్నకుసమాధానంఇస్తూపాఠశాలలో ద్విభాషా సూత్రాన్ని అమలుపరచవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు భారత ప్రభుత్వం సలహాఇచ్చిన మాట వాస్తవమేనని, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సూత్రాన్ని అంగీకరించాయని కూడా తెలియజేశారు.

యూనియన్ల పరిగణన

1930 జూలైలో జరిగిన పమ్మె పర్యవసానంగా పరిగణన రద్దుచేసిన 130 యూనియన్లు, అసోసియేషన్లతో సూటిఇరవై ఆరింటికి వెనకటి మరుతలమీదనే తిరిగి పరిగణన ఇవ్వడం జరిగిందనీ, మిగతా 8 అసోసియేషన్లు ఇండియన్ ఆడిట్, అకౌంటు డిపార్టుమెంటుకు సంబంధించినవనీ దేశీయ వ్యవహారాల మంత్రిత్వశాఖలో మంత్రి శ్రీ బి. ఎన్. భారాల్, శ్రీ బి. ఎన్. భార్గవ అడిగిన ప్రశ్నకు లిఖితంగా జవాబిస్తూ తెలియచేశారు. పరిగణన ఉపసంహరించినప్పుడు అమలులోవున్న నిబంధనల ప్రకారం వెనకేర్పవలసిన విధులను నిర్వహించకపోవడమే ఈ మూడు అసోసియేషన్లకు పరిగణన తిరిగి లభించకపోవడానికి కారణం అని మంత్రి వివరించారు

లియో పార్గెయల్ శిఖరం అధిరోహణ

హిమాలయ పర్వత శిఖరమైన లియోపార్గిల్ (22,210 అడుగుల ఎత్తు) అధిరోహణ కుపక్రమించిన కెప్టెన్ పి. యస్. బఖీ, యిద్దరు షెర్పాలూ 1962 జూన్ 21 వ తేదీన 21,000 అడుగుల ఎత్తున క్యాంపు 11 ను స్థాపించడానికి స్థలాన్ని ఎంచుకొని సాయంత్రం 8 గంటలకు తిరిగి క్రిందకువస్తున్నాడని కెప్టెన్ బక్షీ శాలు జారి గట్టి మంచుగడ్డమీద పడ్డారనీ, ఆరోపిత ఆయన మిగిలినవారుకూడ క్రిందకు పడిపోయారనీ, కెప్టెన్ బక్షీ, యిద్దరు షెర్పాలు తీవ్ర గాయంతగిలి అక్కడే మరణించారనీ, లోక్ సభలో కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖలో మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య శ్రీ రామసాహే ప్రశ్నకు చెప్పిన సమాధానంలో తెలియజేశారు.

విజ్ఞానమందిరాలు రాష్ట్ర ప్రభుత్వాలకు అదిలీ

విజ్ఞానమందిరాల నిర్వహణభాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు అదిలీ చేయాలనే ప్రతిపాదనకు ఇంకా తుది రూపం ఇవ్వడం జరుగలేదనీ, ఈ విషయం కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పరిశీలిస్తున్నదనీ రాజ్యసభలో కేంద్రశాస్త్ర పరిశోధన సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ తెలియజేశారు.

ఈవిజ్ఞాన మందిరాలను రాష్ట్ర ప్రభుత్వాలకు అదిలీ చేసిన తర్వాత మొదటి మూడు సంవత్సరాలలో పాటికైయ్యే పునరావృత వ్యయం అంతా పూర్తిగా కేంద్ర ప్రభుత్వం భరించాలనీ ఆటుతర్వాత మొదట్లో బాధ్యత సంవత్సరంలో 25 శాతంతో ప్రారంభించి క్రమంగా ఈ ఖర్చుభరించే బాధ్యత అంతాఆయా రాష్ట్ర ప్రభుత్వాలు వహించాలని కూడా చెప్పబడింది. విజ్ఞాన మందిరాల స్థలాలకీ, భవనాలకీ అయ్యే కర్చు మినహాయిస్తే మిగతా మొత్తం ఖర్చులో 75 శాతం పూర్వంమాదిరిగానే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు భరించవలసిఉంటుంది.

అస్సాంలో చమురుగనుల అన్వేషణ

లక్వా, రిరోర్, జార్వాట్ ప్రాంతాలలో చమురు గనుల అన్వేషణకు చమురు, సహజ వాయు సంస్థకు అస్సాం ప్రభుత్వం లైసెన్సునివ్వలేదని ఆయిల్ ఇండియా ప్రాంతాలకు సంబంధించిన రాయల్టీ వివాదముతో ఈ విషయాన్ని ముడిపెట్టిందనీ కేంద్ర గనులూ, ఇంధన శాఖామంత్రి శ్రీ కె. డి. మాలవీయ రాజ్యసభలో శ్రీ నవాబుసింగ్ చౌహాన్ అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకముగా సమాధానము చెప్పారు.

రాయల్టీని నిర్ణయించే సూత్రాన్ని తమ ఆమోదంతోనే రూపొందించాలని అస్సాంప్రభుత్వం కోరిందనికూడా ఆయన చెప్పారు.

అస్సాం ముఖ్యమంత్రితో 1962 జూలై ఆఖరివారంలో చర్చలు జరిగాయనీ, యీ సమస్యను పరిష్కరించి చమురుగనుల అన్వేషణ కార్యక్రమం త్వరితంగా సాగేందుకువీలుగా అస్సాం ప్రభుత్వం ఒక పద్ధతిని రూపొందించాలని అంగీకరించబడిందనీ, చమురు, సహజవాయువు నష్టపు లైసెన్సులు జారీ కాగలవనీ కూడా మంత్రి తెలియజేశారు.

గోవాలో ఉక్కుయంత్రాగారం

తృతీయ ప్రణాళికా కాలములో గోవాలో ఉక్కు యంత్రాగారాన్ని నెలకొల్పాలనే ప్రతిపాదన ఏదీ లేదని ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం రాజ్యసభలో శ్రీ సీతారాం జయపూరియా ప్రశ్నకు లిఖితంగా జవాబిస్తూ తెలియచేశారు. నాల్గవ ప్రణాళికలో ఇనుము, ఉక్కు కార్యక్రమంలో చేర్చవలసిన అంశాలను ఇటీవల యేర్పాటు చేసిన ఒక పారధ్య సంఘం పరిశీలిస్తుందని, యీ పారధ్యసంఘం పైవిషయాన్ని కూడా పరిశీలించవచ్చునని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

మంచుగడ్డలు తయారుచేసే ఫ్యాక్టరీలపై కట్టుదిట్టమైన తణిఖీ

ఢిల్లీలో ఒక మంచుగడ్డలో ఎలుక కనిపించిందనీ, ఒక సోడా బుడ్డిలోపల బల్లి పడి ఉంటే ఆ బుడ్డిని దానిని ఢిల్లీ మునిసిపలు కార్పొరేషన్ అధికారులకు తెచ్చి చూపించారని, ఆరోగ్య మంత్రిణి డాక్టరు సుశీలా నయ్యర్ రాజ్యసభలో శ్రీ ఆర్. పి. ఎన్. సిన్హా, ఫరీదుల్ హక్ అన్సారీల ప్రశ్నకు లిఖితంగా జవాబిస్తూ తెలియజేశారు.

మంచుగడ్డలను ఆహార పదార్థాలను తయారుచేసే ఫ్యాక్టరీలపై కట్టుదిట్టమైన తణిఖీ ఏర్పాటు చేయడానికి మునిసిపల్ ఆరోగ్య శాఖాధికారులు తగు చర్యలు తీసుకున్నారని, వివిధ రకాల ఆహార పదార్థాలు అమ్మకం చేసే స్థలాలలో నిర్విఘ్నంగా కూడా ఏర్పాటు చేస్తున్నారని ఆమె చెప్పారు.

కొంత "వారింజ" పానీయం కొన్ని గాజు ముక్కలు ఉన్న తెరిచిన సోడా బుడ్డి ఒకటి తమకు అందజేయబడిందని ఢిల్లీ మునిసిపలు కార్పొరేషను వారు తెలియ జేసినట్లు కూడా ఆమె తెలిపింది. ఈ సోడా ఫ్యాక్టరీని వెంటనే తణిఖీ చేయగా అక్కడ అది చాలా అపరిశుభ్రపు పద్ధతిలో పని చేస్తున్నట్లు కన్పించిందని, వెంటనే లోపాలను సరిదిద్దడం జరిగిందనీ, ఇటువంటి పానీయాలను ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీలూ వాటిని అమ్మే చిల్లర దుకాణాలపై గట్టి తణిఖీ ఏర్పాటు చేయడం జరుగుతోందని ఆమె చెప్పారు.

నైవేలి థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు

మాస్కో, ఆగస్టు 8

నైవేలి థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు సోవియట్ ప్రజలు నిర్మిస్తారు. 1965 సంవత్సరాంతానికి యీ కేంద్రం కెపాసిటీ 400,000 కిలోవాట్లవుతుంది. ఇది భారత దేశంలో పైకెక్కిన రష్యా పని చేసేనే అత్యంత పెద్ద థర్మల్ విద్యుత్ కేంద్రమవుతుంది.

పారిశ్రామికంగా చురుగ్గా విద్యుత్ ఉత్పత్తి ఆయ్యేటట్లుగా సోవియట్ ఇంజనీర్లు యీ కేంద్రాన్ని నిర్మిస్తారు. అందుకనే దీనిని ఆయిల్ ఇంధనంగా వినియోగించబడుతుంది. (నైవేలి వద్దలి గ్రైట్ నిధులు 2,000,000,000 టన్నులున్నాయని అంచనా).

ఈ కేంద్రానికి యంత్రాలన్నీ సోవియట్ దేశంలో తయారయ్యాయి. జనరేటర్లు, హైడ్రోజన్ కూలర్లు ఒక సెంట్రల్ కెంట్రోలుండి స్వయంచలన పద్ధతులతో పనిచేస్తాయి.

సోవియట్ నిపుణులు, కేంద్రాన్ని ఆపెంచిల్ చేయడంలోనే కాకుండా యంత్రాలగూర్చి పూర్తిగా తెలుసుకోవానికి గూడా సాయపడుతున్నారు. కొంతమంది భారతీయ నిపుణులు సోవియట్ దేశంలో శిక్షణ పొందారు.

ఈవిద్యుత్ కేంద్రం ఉత్పత్తి ప్రారంభిస్తే దక్షిణ భారతదేశంలో విద్యుచ్ఛక్తి సరఫరా సమస్యా పరిష్కారం సాధ్యమవుతుంది.

సోవియట్ సాంకేతిక సహాయంతో భారతదేశంలో (రోర్కెలా, భిలాయ్, దుర్గాపూర్‌లలో) మరొక మూడు థర్మల్ విద్యుత్ కేంద్రాలు నిర్మించబడుతాయి. ఇవికాక భాక్రాలో 1,300,000 కిలోవాట్ల జలవిద్యుత్ కేంద్రం నిర్మించబడుతుంది. వీటికి యంత్రాలన్నీ సోవియట్ దేశంలో తయారవుతాయి.

అన్వారులులూం కాలేజీవిద్యార్థి సంఘ కార్యవర్గం

హైదరాబాద్, ఆగస్టు 8

అన్వారుల్లులూం కాలేజి విద్యార్థి సంఘ నూతన కార్యవర్గానికి యీ క్రింగివారు యెన్నికైనారు- అధ్యక్షులు: శ్రీ అక్లంరషీద్. ఉపాధ్యక్షులు: శ్రీ ముజఫరుల్లా ఖాన్, ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు ఎస్. యం. గౌస్, సయ్యద్ కరీం, కోశాధికారి: శ్రీ కె. ఇంట్యాజ్ అర్షీన్ క్రీడాశాఖ కార్యదర్శి: శ్రీ సి. ఎస్. మదన్ రాజ్.

రాజస్థాన్ కాలువ నిర్మాణం

రాజస్థాన్ కాలువ నిర్మాణంలో వానిరకం ఇటుకలు సిమెంటు వాడుతున్నట్లు పత్రికలలో ఇటీవల పడిన వార్తలను ప్రభుత్వం గమనించిందా? అని డాక్టర్ ఎ. సుబ్బారావు అడిగిన ఒక ప్రశ్నకు రాజ్యసభలో కేంద్ర ఇరిగేషను విద్యుత్తు మంత్రి హాఫీజ్ మహమ్మద్ ఇబ్రాహీం లిఖితంగా జవాబిస్తూ పంజాబు ప్రభుత్వపు ఇరిగేషను విద్యుత్తు శాఖ ఉపమంత్రి జూలై 1వ తేదిన ఆకస్మికంగా వెళ్ళి తణిఖీ చేయగా హరికకు సుమారు 5ర మైళ్ళ దూరంలో సరిగా కాల్చని ఇటుకలు కొన్ని నిర్మాణంలో ఉపయోగిస్తున్నట్లు తేలిందని తెలిపారు. మరో ప్రశ్నకు జవాబిస్తూ ఈ విషయమై దర్యాప్తు జరపవలసిందిగా పంజాబు ప్రభుత్వం ఉత్తరవు చేసిందనీ, విచారణ ఫలితాలు యింకా అందలేదనీ ఈ ప్రాంతంలో నిర్మాణ కార్యక్రమాలపైనే పర్యవేక్షణ జరుపుతున్న నిబంధనలు అధికారులను నెరవేరు అధికారులను సస్పెండు చేయడం జరిగిందని మంత్రి వివరించారు.

ప్రజాసామాన్యానికి వార్తా ప్రచారం

ప్రజా సామాన్యానికి వార్తాప్రచారముచేసే విభాగాలలో శిక్షణ యిచ్చే నిమిత్తం ఒక కేంద్రాన్ని నెలకొల్పు విషయమై పోర్టు సంస్థతో సంప్రదింపులు జరుపుతున్నామని రేడియో సమాచార మంత్రి డాక్టర్ వెజవాడ గోపాలరెడ్డి లోక సభలో శ్రీ శ్రీ నారాయణదాస్ ప్రశ్నకు లిఖితంగా జవాబిస్తూ తెలియజేశారు. దేశ విదేశాలలోని వార్తలు తెలుసుకునే సౌకర్యము ఏ మేరకు కొరవడింది దేన్ని నిమిత్తం సర్వే జరపాలన్న విషయం పరిశీలనలో ఉందనీ కానీ అటువంటి సర్వే ఏర్పాటుచేసే అవకాశం ఎక్కువ లేదని డాక్టర్ గోపాలరెడ్డి చెప్పారు.

సంతాన నిరోధక శస్త్రచికిత్సలు

భారత ప్రభుత్వం సంతాన నిరోధక శస్త్రచికిత్సలను నిర్వహించడంలో ఉన్న న్యాయశాస్త్ర సంబంధపు చిక్కులను సమగ్రముగా పరిశీలించిందని. అందుమీదట కార్యాచరణ లిరుపురి లిఖితానుమతితో శస్త్రచికిత్సకు కెనులను జాగ్రత్తగా ఎంచుకొని వాటిని కొనసాగిస్తూ ఉండవచ్చునని నిర్ణయించడం జరిగిందనీ ఆరోగ్య మంత్రిణి డాక్టర్ సుశీలా నాయర్ రాజ్యసభలో శ్రీ ఎ.బి. వాజ్‌పాయి ప్రశ్నకు లిఖితంగా జవాబి తెలియజేశారు.

చైనా ఆరోపణల్లో గల అనౌచిత్యం

లడక్ ప్రదేశాల్లో మన విమానాలు ఎగిరితే అదే ఉల్లంఘనల క్రింద చెబుతున్నారని శ్రీ మీనన్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 8

ఇటీవల జెనీవాలో చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్-యీతో తాను మాట్లాడిన సందర్భంగా చైనా చర్యలన్నింటిని గురించిన ప్రస్తావన తాను కావించినట్లు నేడు లోకసభలో రక్షణ మంత్రి శ్రీ వి.కె. కృష్ణమీనన్ తెలిపారు.

ఇండియా తన ఆకాశ పరిధిని ఉల్లంఘిస్తున్నదనటం చైనా కావించిన ఆరోపణలు. తదితర చైనా-ఇండియా సరిహద్దు వివాద విశేషాలు అన్నీ చర్చించబడ్డాయా లేక చైనా వాటిని దుష్ప్రచారానికుపయోగించుకున్నారని ప్రధాని చెప్పమన్న సందేశం చెప్పి ఊరుకోడం జరిగిందా అని శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నించారు.

ఇందుకు జవాబిస్తూ శ్రీ మీనన్ తాను జెనీవా యాత్ర గర్వకోరం పోలేదన్నారు. అంతకు ముందు చైనా ఆరోపణను తెచ్చికొన్ని ప్రశ్నలకు జవాబిస్తూ శ్రీ మీనన్ ఇండియా ఏమాత్రం చైనా ఆకాశపరిధిని ఉల్లంఘించలేదన్నారు. చైనావారుకూడా మన ఆకాశపరిధి ఉల్లంఘించినట్లు ఘటనలు ఇటీవలగా ఏమీ తన దృష్టికి రాలేదని కూడా శ్రీ మీనన్ అన్నారు.

జూన్ 28 న ఇండియాపై ఆరోపణతో చైనా ఒక పత్రం పంపిందికదా అని శ్రీ నాథ్‌పాయ్ మరో 7 గురు కలిసి ఒక ప్రశ్న వేశారు. దానికి రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య జవాబిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ లోకసభలో ప్రవేశపెట్టిన ఆరవశ్వేత పత్రాంశాల్ని గమనించాల్సిందిగా కోరారు. మొరుణ్ణిగోట్టి మొర్రో అనే చైనా విధానం ఇండియాకు అర్థమై ఉండాలికదా, యిటీవల ఏదైనా అలాంటి ఆకాశ పరిధి ఉల్లంఘన జరిగిందా అని తిరిగి ప్రశ్నించగా లేదని శ్రీ మీనన్ జవాబిచ్చారు.

చైనావారి దురాక్రమణ జరిగితే రష్యాపై జరిగినట్లేనని కృశ్చేవ్ చేసిన ప్రకటన విషయంలో రష్యాకు యీ సరిహద్దు వివాదాలపట్ల ఎట్టి దృక్పథం ఉందో నిజమైనా తెలుసుకున్నారా అని శ్రీ నాథ్‌పాయ్ ప్రశ్నించగా యీ అనుబంధ ప్రశ్న అలాంటి ప్రశ్నకు అనుబంధించినది కాదని జవాబిచ్చారు. చైనా ఇండియా సమాంతరం చైనా ప్రాంతాన్ని దురాక్రమించ లేదన్నారు.

చైనామనఆకాశపరిధినిఉల్లంఘిస్తున్న సంఘటనల జాబితా వారాటికి పెరుగుతున్నదనీ 1961 నుండి 1962 జూన్ వరకు చైనా మూడువందల సార్లు ఉల్లంఘనలకు పాల్పడినట్లుఉన్న విషయం నిజమేనా అని శ్రీ ఎ. పి. జైన్ అడిగారు. లోకసభలో ప్రవేశపెట్టబడిన శ్వేత పత్రంలో యీ వివరాలన్నీ ఉన్నాయని శ్రీ మీనన్ చెప్పారు. ఇక చైనా ఆరోపణలను ఇండియా ఖండిస్తూనే ఉన్నదన్నారు.

అయితే ఇండియా ఖండనలకు చైనా ఏమంటున్నదని శ్రీ ఎం.ఎల్. ద్వివేది అడిగార

రక్షణరంగాలలో ఫింఛను పెరుగుదల

ఆఫీసరు హోదాకు దిగువ వర్గాల సిబ్బందికి

న్యూఢిల్లీ, ఆగస్టు 8

రక్షణరంగాలలో ఆఫీసరు హోదాకు క్రింది అన్ని హోదాల, వర్గాల సిబ్బందికి పెన్షనుకు సంబంధించిన రేట్లను తగు విధముగా సవరించే విషయాన్ని భారత ప్రభుత్వం పరిశీలించిందని పింఛను రేట్లు యివ్వగల సవరించబడ్డాయని, 1962 ఆగస్టు 6వ తేదీన ప్రభుత్వఉత్తర్వులు జారీ అయ్యాయని రక్షణ మంత్రిత్వ శాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

అందులో యింకా యీ విషయాలున్నాయి:-

ఆఫీసరు హోదాకు క్రింది అన్ని హోదాల, వర్గాల సిబ్బందికి పింఛను పెంచారు. ఉదాహరణకు, పింఛను అర్హత నిచ్చే 15 సంవత్సరాల సర్వీసుగల ఎఫ్.టి.హెచ్ (ఆతి స్వల్ప కీలకముగల వర్గాలు,) వర్గాలలో నిమ్నాయి నెలకు పింఛను యిదివరకటివలె రు. 15లు కాక యిప్పుడు రు. 17లు వస్తుంది. దీనితోడు సర్వీసులో ప్రతీ అదనపు సంవత్సరానికి యిదివరకటివలె ఒక రూపాయి చొప్పునగాక యిప్పుడు 1న్నర రు. చొప్పున పింఛను మొత్తానికి కలుపుతారు. నౌకా, వైమానిక దళాలలో 15వళ్ళ సర్వీసుగల క్రింది తరగతుల సిబ్బందికి అంటే "బి" వర్గములో దృఢకాయుడయిన జానికి యిదివరకటివలె 22 రు.లు గాక యిప్పుడు 28రు.లు అయిరవ వర్గంలో వైమానికునికి (ఎయిర్ క్రాఫ్టుమన్)కి యిదివరకటివలె 30 రూ. లు గాక లు ప్పుడు 21 రూ. లు పింఛనుగా యిస్తారు. అంతే సర్వీసుగల "ఎ" వర్గంలోని నిమ్నాయికి పింఛనును నెలకు 27 రు.ల నుంచి 50రు.లకు పెంచారు. దానితోడు ప్రతీ అదనపు సంవత్సరానికి యిదివరకటివలెయి 1.చొప్పునగాక, యిప్పుడు రెండు రూ. ల చొప్పున పింఛనుకు కలుపుతారు.

అలాగే 32సంవత్సరాల అర్హమైన సర్వీసుగల ఇ ఎఫ్.టి.హెచ్ వర్గానికి మాస్టేదార్ మేజరుకు యిదివరకటివలె నెలకు రు 140 చొప్పునగాక యిప్పుడు నెలకు రు. 168 చొప్పున పింఛను యిస్తారు. కమిషన్డు ఆఫీసర్లకు క్రింది హోదాలలో వున్నతమైన హోదాలలో ఉన్న నిమ్నాయికి అంటేఫిఫ్ అర్టిఫైకర్లూ, చీఫ్ మెకానికల్ ఇంజినీరు, మాస్టర్ బారటర్ ఆఫీసర్ల (3నుంచి 5వ వర్గం వరకూ) యిదివరకటి పింఛను మొత్తాన్ని 25వళ్ళ అర్హమైన సర్వీసునకు నెలకు రు. 128లకు, 30 వళ్ళ అర్హమైన సర్వీసుకు రు. 180 న్నరలకూ పెంచారు.

సవరించిన యీ పింఛను రేట్లు 1961 ఏప్రిల్ 1వ తేదీనుంచి అమలులోకి వస్తాయి. అంటే 1961 ఏప్రిల్ 1వ తేదీనగాని లేదా ఆ తర్వాతగాని ఉద్యోగవిరమణచేసే నిమ్నాయికి యీ రేట్లు వర్తిస్తాయి. ఈ కొత్త రేట్ల ప్రకారం వారికి పింఛను బకాయిలు చెల్లించబడతాయి.

చైనాతో యుద్ధభయం లేదు

శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య ప్రకటన

హైదరాబాదు, ఆగస్టు 8

